నేను చేసిన పని

గుడిపాటి వెంకటాచలంగారు, బి. ఏ., ఎల్. టి.,

జడ్జీగారూ, నాకుమీరు వురిశిక్ష వేస్తారు. అంతేనా? కానీండి! నేను చేసినపనికి తగిన శిక్షేనని నేనిప్పుడే వొప్పుకుంటున్నాను. కాని తక్కినవాళ్ళు చేసినపనులకి యేంశిక్ష వేస్తారు? వాళ్ళనసలు కోర్టుకి రప్పించనే లేదే? మీ 'లా' ప్రకారం వాళ్ళుచేసినవి తప్పులన్నా కావే? పోనీండి. హత్యచేశాను. కాని చేసినందుకు నాకు ఒక్కరవ్వ దిగులు లేదు. నేను పుట్టిన తరువాత చేసిన మహాసుకృతి మదివొక్కటే. స్వర్గమేవుంటే, న్యాయంవిచారించే దేవుడేవుంటే, నాకు వెంటనే స్వర్గమిస్తాడు. నేను చేసినపని నన్నానందంలో ముంచేస్తోంది.

యీ ఘోరానికంతా నాభార్యే కారణం. నాచెల్లెలిని బీద కుటుంబం వాళ్ళకిచ్చాము. దానికి వొక్కడే కొడుకు. నాచెల్లెలిని నాబావని చూస్తే నాకెంతో ప్రేమ. నాకిద్దరు కూతుళ్ళు. నాపెద్ద అమ్మాయిని తనకొడుకు రాముడికిమ్మని నాచెల్లెలు అడిగింది. నాకు చాలా సంతోషమయింది. కాని చివరకు వీలయిందికాదు. కారణం నాభార్య అల్లరి. యేంచెయ్యను? సంసారములో శాంతివుండాలా? వేరే సంబంధము చేశాను, డబ్బున్నవాడికి. యింతలో మాబావ పోయినాడు. నాచెల్లెల్ని వొచ్చి మాయింటోనే వుండమన్నా కాని తెలివి కలది. నాచెల్లెలొప్పుకుంటుందా? నాభార్య సంగతి తెలియదూ? నమస్కారం పెట్టిరానన్నది. కాని పాపం భర్తపోయిన యేడాదిలోపలనే ఆదిగుల్తోనే అదీపోయింది, పోయేముందు, నాకు తనకొడుకుని పదహారేళ్ళవాణ్ణి వప్పగించి, చిన్నమ్మాయినిచ్చి అతనికి పెండ్లిచెయ్యమని కాళ్ళుపట్టుకుంది. తలుచుకుంటే నాకళ్ళంబడి యిప్పుడు నీళ్ళు కారుతున్నాయి. సిగ్గుతో నామొహం మాడిపోతోంది. ఆపెళ్ళీ, నాభార్యపడనీదని నాకు అప్పుడే తెలుసు. అయినా

చాప మంచంమీద గాచెల్లెల్లూ వేసుకుంటేనే నీ చెప్పు? అంది కదా, తల్లీదండ్రీ లేనివాడికి నువ్వుగాక ఇంకెవ్వరున్నయ్యా! నీ హృదయం మంచిదే, కాని వాడిని అంత విరుద్ధంగా వృద్ధి చెయ్యగలవు? రాముణ్ణి యింటోంచి పంపిస్తుందా? అమ్మాయిన్చి చేస్తే అల్లుడని ప్రేమిస్తుంది, వాడూ దయవుస్తుంది. నామీద వొట్టు యిస్తుంది ఏని, అంది.

రాముడు మా యింట్లోనే పెరిగాడు అప్పట్నించి. నా కూతురు అమ్మాయి అమ్మన్నమీనాక్షి నాకు చిన్నప్పటినించి చాలా ప్రేమ. తండ్రి కూతుళ్ళకంటె స్నేహితులలాగుండే వాళ్ళము. యిద్దరం భారతం, రామాయణం కలిసి చదువుకున్నాము. ఒక్కరోజు నేను లేకపోతే గిజగిజలాడేది. యిప్పుడు మాత్రం రాముడుకూడా కలిశాడు. నా భార్యకి రాముణ్ణి చూస్తే నిష్కారణంగా ద్వేషం. ఆ మెట్టు తప్పించుకోడాని ముగ్గురం యేమూలో, కొల్లో యేచెట్టుకిందో చేరేవాళ్ళం. కథలూ, కబుర్లూ, నీతులూ, మహాత్ముల చరిత్రలూ, అన్నీ చదివి, చర్చించుకునేవాళ్ళం. రాముడంత మంచికుర్రవాణ్ణి నేనెన్నడూ చూడలేదు. చాలా బాగా చదువుకునేవాడు. వూళ్ళో అందరికీ అతని మీద ప్రేమ, నాభార్యకి తప్ప అతనడకువగా వుచ్చుకొని ఆమెకు కోప మెక్కువయ్యేది.

మొదటినుంచి అందరికీనూ అమ్మడికీ రాముడికీ సంబంధం నిశ్చయమైనట్లు మాట్లాడుతూ వచ్చాను. నా భార్యకు రాత్రిళ్ళు మాట్లాడేది కాదు. ఆవిషయమై అమ్మడికి పదకొండేళ్ళొచ్చాయి. వైశాఖ మాసంలో ముహూర్తం పెట్టాను. నా భార్య ఆవిషయమై యేమీ జోక్యం కలుగచేసుకోలేదు. నాకుచాలా సంతోషమయింది. అంత సులభంగాపోనిస్తుందని యెన్నడూ నేననుకోలా.

మాఘమాసంలో నాభార్య, అమ్మనాక్షి నాకావమరిది పెళ్ళికి వెళ్ళారు. రాముడూ నేనూ మామ్మనమ్మా మాత్రమే యింట్లో వున్నాము.

నాకుటుంబము తిరిగివొచ్చారు. అమ్మడు బండిలోంచిదిగింది నాకళ్లు తిరిగిపోయినాయి. కిందపడిపోయినాను. పసుపుచీరా, మెళ్లోబంగారు చిప్పలూ, నల్లపూసలూ, అమ్మన్న తయారయింది రాగానేనన్ను కావిలించుకుని బిగ్గరగా యేడ్చింది. చిరునవ్వు నవ్వుకుంటూ, కులుకుతూ, బనారసు చీరకట్టుకుని, ఆబట్టతలా, పీచుజుట్టూ, చీకిరికళ్లేసుకుని, యిప్పటికల్లో యేమొహం మహాద్వేషంపుట్టిస్తో వుంటుందో, ఆభార్య దగ్గిరికొచ్చింది. ‟మీతో చెప్పకుండా యీపని చేసినందుకు క్షమించాలి” అంది. అనకుండా యింటోకిపోతే సహించేవాణ్ణే యెట్లాగోవోకలాగు. ఆమాటతో తోచిందినాకు, మొగవాడికి బలమెందుకుందో. రోడ్డుమీదేయీడ్చి దవడమీదకొట్టాను. అదిరి కిందపడ్డది. అదేనేను మొదటిసారీ, ఆఖరుసారీ, ఆడదాన్ని కొట్టడం.

పాపం, నాన్నతో చెపుతానని అమ్మను పెళ్ళిముందు చాలాయేడ్చిందట. ఆపెళ్ళి నేను రద్దుచేయించవొచ్చనికూడా అన్నారు, కొందరు. కానీ ఆధైర్యంనాకులేకపోయింది. అంతమాత్రంధైర్యముంటే సంగతులిట్లాయెందుకు తటస్థిస్తాయి? కనపడ్డప్పుడల్లా రాముడు దిగులుతో నావొంకచూస్తున్నాడు. అమ్మన్న ఒకటేయేడుపు వాళ్ళయిద్దర్నీ నాభార్య ఒకటేతిట్లు. రాముడిమొహం చూసినప్పుడల్లా, నాచెల్లెలూ, ఆమె మరణశయ్యా, నావాగ్దానం, అన్నీ జ్ఞాపకమొచ్చేవి. అమ్మన్నా రాముడూ ఒకరితోవొకరు మాట్లాడుకోడం మానేశారు. రాముడిస్థితి మాయింటో మరీదుస్సహమయిపోయింది. నాభార్య వాణ్ణే యెదురుగా నానాతిట్లూ తిట్టడం మొదలుపెట్టింది. యేమన్నా అంటే రాగాలూ, రోడ్డుమీద అరవడమూనూ? యేంచెయ్యను? రాముడు నాయింట్లోంచివెళ్ళి వేరేగదిలోవుండి, భోజనానికిమాత్రం వొచ్చేవాడు. ఇంకారోజులెట్లాగడిచాయో తెలియదు.

పెళ్ళయిన యేడాదిలోపుగానే నా భార్య చనిపోయింది. కాని యిప్పటికీ దానిమీద నాకు కోపంపోలేదు. యీ దుర్దశకంతా అదే

కారణం. యింక ఆ అల్లుడితో వ్యవహారాలు నాకెక్కిన పడ్డాయి. ఆయనపేరు నాగేశ్వరావు. వకీలు. ఆయనతాతో, ముత్తాతో, డిప్యూటీకలెక్టరుపని చేశాడట, అదీ గర్వం. అతనొక్కడే సంసారం లో బి. యల్ అయినట్లు మాట్లాడేవాడు. అమ్మన్నకి నా ఆస్తిలో సగం భాగం వ్రాయించియిస్తానని నాభార్య అతన్తో చెప్పిందట. రాముడికి యీఆస్తి యిస్తానేమోనని ఆ అల్లుడికి బెంగపట్టుకుంది. ముందే తనకు సగం ఆస్తివ్రాసియ్యమన్నాడు, వీల్లేదంటే, పోట్లాడాడు, అడ్డమైన తిట్లూ తిట్టాడు. దానికి తీసుకొస్తానన్నాడు యేంచెయ్యను! ఛండాలుడు, పరమనీచుడు, బానిస, కావడం మంచిది, యీదేశంలో ఆడపిల్లతండ్రి కావడంకంటె. అన్నితిట్లుతినీ వూరుకున్నా.

అమ్మన్న నత్తవారింటికి పంపాను, నేను ఆస్తివ్రాసియ్యలేదని కోపంతోనూ, అమన్న మెత్తని స్వభావాన్ని చూసి, అత్తమామలూ, తోడుకోడళ్ళూ బాధించేడం మొదలుపెట్టారు నన్ను బతిమాలి ఆస్తి వ్రాయించియియ్యమని అమ్మన్నని బలవంతం చేశారు. దానిచూస్తే. పెడుతున్న బాధలూ, పెట్టనివీ, అన్నీ నాగుండెబద్దలయ్యేట్లు వృత్తాంతాలు వ్రాయించారు. నేనావూరువెళ్ళి దాన్ని పంపమని అడిగాను. ఆస్తి రాసిస్తే పంపుతామన్నారు.

ఒకయేడాది అయింతరవాత అమ్మన్న గర్భిణితో వుందనీ కాన్పుకి తీసికెళ్ళమనీ వ్రాశాడు. చాల సంతోషంతో తీసుకొచ్చాను అమ్మన్న. అత్తవారింటికెళ్ళింతరవాత నావొంటరితనాన్ని చూసి జాలిపడి, రాముడు నాయింట్లోనేవున్నాడు. అవూళ్ళో కలెక్టరాఫీసులో హెడ్ గుమాస్తా వుద్యోగం అతను పెళ్ళి చేసుకోలేదు. పెళ్ళిసంగతెత్తితే మాట్లాడేవాడు కాడు. యెదిగినకూతుళ్ళకి మొగుళ్ళని వెదికే వాళ్ళు భాగ్యల్ని కమ్మంతొక్కితే. తిట్టివెళ్ళగొట్టేవాడు. యెదిగినవాడు వొంటరిగా అట్లా బ్రహ్మచారిగా కాలంగడుపుతో వుంటే నాకు యెంతో దిగులేసేది.

నే ను చే సి న ప ని.

అమ్మన్నని తీసుకొచ్చినరోజు మాయిద్దరికీ పెద్ద వుత్సవంలాగుంది. అమ్మన్నకి పరిచర్య చెయ్యడానికి ఒకముసలమ్మని తీసుకొచ్చాము. రాముడు ఆఫీసునించి రాగానే, ముగ్గురం, యేవో, పిచ్చిఆటలు ఆడే వాళ్ళం చేదువుకునేవాళ్ళం, మాట్లాడుకొనేవాళ్ళం. అమ్మన్న యేమన్నా చెయ్యమని అడిగితేచాలు. యిద్దరం పరిగెత్తుకెళ్ళేవాళ్ళం. యేది కావాలంటే అది యిద్దరం కొనుక్కొచ్చి యిచ్చేవాళ్లం. ఒకరోజు అమ్మన్న ‹‹నాన్నా, పుట్టినప్పణ్ణించి యింతసౌఖ్యము యెరగను. యిద్దరు మొగాళ్లు నాకిట్లా సేవచేస్తూవుంటే రాణిలాగుంది నాపని’’ అంది. అమ్మన్న వెళ్ళిపొయ్యేరోజు తలుచుకునివొణికాను.

కొన్నిరోజుల్లో కొత్తవిషయం ఒకటి సంభవించింది. పేర్చిమదాగడం కష్టం. మధురస్వరాలతో మోగుతుంది. మృదుదృష్టులతో ప్రకాశిస్తుంది. అమ్మన్నకీ రాముడికీ యెప్పుడూ ఒకరిమీదే ఒకరికి కళ్ళు. నాకు భయమేసింది. కాని తండ్రిని నేనేమనను? అయినా మునిగిపోయిందేముంది? వాళ్ళకి చెడ్డతలపులున్నాయని నేను ముందే యెందుకనుకోవాలి?

ఇంతలో కాన్పొచ్చింది. మేమిద్దరం ముసలమ్మల్లాగ గదితలుపు దగ్గర కూచున్నాము, వొణుకుతో. అమ్మాయి వొకమూలుగు మూలిగినప్పుడల్లా, మేమిద్దరం చెరివొక పెద్దమూలుగు, మూలిగేవాళ్ళం. ఇద్దరం చెరోమంత్రసాన్ని, చెరోడాక్టర్ని, యేర్పరిచాము, యేమీ అక్కర్లేకపోయినా. యేదో అమ్మన్నకాన్పుకి మాయిద్దరి అవసరం వున్నట్టే యిల్లంతాపరుగెత్తాము. నేను వేణ్ణీళ్లుమంటపెట్టాను. రాముడు కాఫీ కాచాడు. యిద్దరం తలుపుదగ్గిరికెళ్లి ‹‹వేన్నీళ్ళు కావాలా’’ కాఫీకావలా! అన్నాము. వాళ్ళునవ్వారు. రెండూ అక్కడపారేసి, యెవరికోసమో వెళ్ళినట్లు వూళ్ళోకొంచం తిరిగేసి, మళ్ళీపని మునుచుకపోయినట్లు ఇంటికొచ్చి, ‹‹యెట్లావుంది?’’ అని అడిగేది. అట్లాగడిపాము ఆరాత్రంతా. ‹‹ రేపుగాని కానుపుగాదు, వెడతానని’’ మంత్ర

సానిఅంటే బయటతలుపు తాళమేసి, ఆ లాంటి దానికి అర్హమయిన చాకిరీచేసి యింటో నేవుంచేశాము. చివరికి ఆస్తి కష్టం లేకుండా నేకన్నది. ఆడపిల్ల పుట్టింది కాని నాలుగో రోజునే అమ్మన్నకి వాతం కమ్మింది. మాయిద్దరిలో వొకరికంటె వొకరికి మతిపోయింది. అత్తవారికి టెలిగ్రాము యిచ్చాము. ఒకరూ రాలేదు. ఆడాక్టర్ని కదలనియ్యేము. పదిరోజులు మేము పడ్డవేదన యింతా అంతా కాదు. చివరికి నెమ్మదించింది. ఇద్దరం మొక్కుబళ్ళు, సమారాధనలూ, పూజలూ చేయించాము.

రాముడు నెలరోజులు శలవ్పెట్టి అమ్మన్న నిద్రపోకుండా చనవుతో అక్కడే కూచునేవాడు. అమ్మన్నని వొక్క నిముషం వొదలి వుండడు. వాడికళ్లల్లోనే వాడిమోహం అంతా తెలుస్తోంది. కాని అమ్మన్న మాయిద్దరినీ మరిచిపోయింది. ఆబిడ్డే లోకం. ఒకరోజు నేనట్లా వెడుతోవుంటే అమ్మన్న కోపముతో అంటున్న యీమాటలు వినపడ్డాయి. "వొద్దన్నేదూ? అట్లాచేస్తే యిక్కడికి రావొద్దు. అప్పటినించి అమ్మన్నని చూస్తే నాకో విధమైన భక్తి యేర్పడ్డది. రాముణ్ణి చూసినకొద్దీ జాలివేసేది. వాడు సంతోషంగా వుండడమే మానేశాడు.

యింతలో అత్తవారు భారసాల చెయ్యమని వుత్తరం రాశారు. మంచిరోజూ అదిచూసి, వుత్తరం రాయాలనుకొంటూ వుండగా, అకాత్తుగా అచంటిపిల్లకి జబ్బుచేసి పోయింది. అమ్మన్న చాలా యేడ్చింది. దాన్ని చూస్తే మాయిద్దరికీ యేమపాగలేదు. అత్తవారు ఒక్కరూ రాలేదు. భారసాలకైతే వస్తామన్నారు. కొత్తబట్టలొస్తా యనేమో? యిప్పుడెందుకొస్తారు? యిట్లామరికొన్ని రోజులుగడిచాయి. అమ్మన్నని అత్తవారింటికి పంపవొద్దా అని ఆలోచన తట్టింది.

యిట్లావూరుకుంటే వాళ్లు పంపమని అడిగేటట్లేరు. అమ్మాయితో ఆమాటంటే వాళ్ళకిలేని తొందర నీకెందుకంది. అప్పుడు యెందుకు

పంపడం అడిగింది. యిట్లావుంటేనేం ఆయనున్నా? అమ్మన్న వెళ్లడం నాకూ యిష్టం లేదు. అమ్మన్నకీ యిష్టంగాలా. వాళ్లకు అక్కర్లేదు యింక వెళ్లటం యెవరికోసం? సంబంధం లేని యీలోకంకోసం. పొరుగింటిపుల్లమ్మ యేమనుకుంటుందో అనిపంపాలి. అదిగాక అమ్మన్న యిప్పుడు అట్లాఅంటుంది గాని, భర్తనివొదిలి యెన్నాళ్లని యిట్లా వుండగలదు?

యింతలో యింకోవిషయం తెలియడం మొదలు పెట్టింది నాకు. పిల్ల పోయింతరవాత సందర్భాలు మారాయి. అమ్మన్న రాముణ్ణి వొదలడం లేదు తనబిడ్డమీది ప్రేమంతా రాముడికిచ్చేసింది వాణ్ణి కచీరికెళ్లనీదు. యింకొక పని చెయ్యనీదు. తనతో నవ్వాలి, కబుర్లు చెప్పాలి యిద్దరూ నన్ను మరిచిపోయినారు. నేను దగ్గర లేకపోతేనే బావుంటుంది. మోహమంత స్వార్థపరమైనది యింకొకటి లేదు. యేమవుతుందోఅని నాకు భయం చాలా యెక్కువయింది. యెట్లానన్నా విడదియ్యాలి కాని ఆసంతోషాన్ని యెట్లా చేతులారా చెడగొట్టను? తప్పేకావొచ్చు. నాకున్నదల్లా వాళ్లిద్దరు. వాళ్ల సౌఖ్యంకాకపోతే, నాకింకేం కావాలి? యిద్దరినీ యెడబాపి ఆదుఃఖం చూసి సంతోషించేనా? నీతికోసం ఆపనిచేసి ధైర్యవంతులమని, నీతివిదులమని సంతోషించేవారుంటారు. కాని నాకు చాతకాలేదు. ఆపని చివరికి రోజూ మించిపోతున్న ఆ అన్యాయాన్ని చూసి వోర్చుకోలేక, కళ్ళుకట్టి, నీతికి ప్రతిష్ఠకి జేడిసి, హృదయం రాయిచేసుకుని, అత్తవారికి అమ్మాయిని వెంటనే తీసికెళ్ళమని రాశాను. జవాబు రాలేదు మళ్ళీమళ్ళీ రాశాను. చివరికి అంత జరూరయితే తీసుకొచ్చి దిగపెట్టమన్నారు. వాళ్ళిద్దరితోనూ అత్తవారు తొందరచేసి రాస్తున్నారని అబద్ధాలు చెప్పినాను. అటు తరువాత నామీద నాకే గౌరవం పోయింది. కటికవాడిపని, నీచమైన దొంగపని చేసినట్లయింది. కళ్లెత్తి వాళ్ల మొహాలు చూడలేకపోయినా. కాని అమ్మన్న యెన్నాళ్లకీ కదలలేదు. యెంతబలవంతం

చేసినా ప్రయాణంకాదు. "చివరికి నేనింటో వుండడం నీకిష్టం లేనట్టుందే నాన్నా!" అని, వెడతాలే నిశ్చింతగావుండు, అని ప్రయాణమయింది. నాకేదు పొచ్చింది. యిద్దరూ ఒక దేహం చీలిపోయినట్లు బాధపడుతున్నారన్న సంగతి నాకు తెలుసు. నీతి, ధర్మం, పాతివ్రత్యం, యీ పేర్లు జపంచేస్తో, నేను నామనసు లోంచి, కరుణనీ ప్రేమనీ తెంపేసి, అమ్మన్నని తీసికెళ్లి అత్తవారింటో దిగపెట్టి వొచ్చేశాను.

రాముడు నాతో సరిగామాట్లాడ్డం మానేశాడు. యేం చెయ్యాను? లోపలకుళ్లుతూ వూరుకున్నా. నేను చేసినపాపం నాపెళ్లాం తెచ్చిపెట్టిన దౌర్భాగ్యం, నాయిద్దర పిల్లల గొంతుగోసింది, అమ్మడు రాముడికి ఉత్తరాలు వ్రాయడం మొదలుపెట్టింది. అతను ఆవుత్తరాలలో భాగాలు కత్తిరించి నాముందర పడేసి వెళ్లేవాడు. అమ్మన్న భర్తకు ఒకతమ్ముడుండేవాడు. అతను చనిపోయిన తరువాత నా అల్లుడు తమ్ముడు భార్యాను తనయింటో అట్టిపెట్టేసుకున్నాడు. యిప్పుడు అమ్మన్న మొహాన తిట్లు చివాట్లుతప్ప యింకేమి లేవు. కొట్టడంకూడా మొదలు బెట్టాడని వ్రాసింది. యిక్కడ రాముడు రోజురోజూ చిక్కిపోతున్నాడు, నాతో యేదో మాటలాడడానికి చూస్తాడు, మళ్లీ మానేస్తాడు. నాకు భయమేసింది. ఉద్రేకములో యేమిచూట్లా చేస్తాడో అని, చివరికి వొకరోజురాత్రి యెత్తాను.

,,అమ్మన్న స్థితి చూశారుకాదూ? తీసుకురారేం?"

,,తీసుకొచ్చి యేంచేసుకోను? భర్తని వొదిలి యెన్నాళ్లని వుంటుంది?"

,,ఆభర్తదగ్గరవుంటే లాభ మేమిటి? చాకిరీ దెబ్బలాటతప్ప. లోకం?"

,,వెధవలోకం! అమ్మన్నని ఆపెనిమిటి సరిగా చూసేటట్టు చెయ్యాదేం? వెళ్లనో అని యేడుస్తున్నదాన్ని లాక్కెళ్లి దిగపెడితిరి. యిప్పుడిట్లా వూరుకుంటారా?"

నేను చేసిన పని.

నేనేమీ మాట్లాడలేదు. నేనుపడేబాధ రాముడికేం తెలుసు? నా యిద్దరుపిల్లలూ నామీద విరోధం కడితే నేను బతకడమెందుకు? నాకింక లోకమేముంది.? అన్యాయంగా నామూలంగా లోకాన్ని చూస్తే నాకన్న జేమపుమూలంగా కద నాబిడ్డలిద్దరూయిట్లాకష్టపడు తున్నది? నీతి అనిపేరుపెట్టి, వాళ్లఖర్మమని సమాధాన పరచుకుని వూరుకునే తల్లిదండ్రులున్నారు, కాని యెందుకో నేనూరుకోలేక పోయినా. అమితబాధ పడ్డాను. వారం రోజుల్లో అమ్మన్న నాకే రాసింది. తనభర్త డొక్కలో తన్నాడనీ, యీసారివాత పెడతానన్నా డనీ,తను భావిలో పడిపోతాననీ. యింక ఆరోజల్లా యమబాధపడ్డా. దాన్ని తీసుకురావాలనికూడా అనుకున్నా, కాని లోకం?

ఆరాత్రి రాముడు యింటికి రాలేదు. యెవరినడిగినా తెలియ దన్నారు. యీభూమిమీద యెందుకున్నానా అనిపించింది నాకా రాత్రి. మర్నాడు సాయంత్రానికి అమ్మన్నని తీసుకొని రాముడు వొచ్చేశాడు. నాకుచాలా సంతోషమూ భయమూ వొచ్చాయి. అత్తవారు పంపనంటేవుంటేబలవంతముగా యిద్దరూవొచ్చేశారు. యేమీఅనకుండా వూరుకున్నా. మళ్లీఅమ్మన్నని పంపేవుద్దేశ్యం నాకుపోయింది. పిల్లిద్దరూకలసి యెందు కుండకూడదూ? అతనివేరే మనిషితో వున్నప్పుడు నాకూతురక్కడే యెందుకుపరిచర్యచేస్తోపడి వుండాలి? భార్యగా యిచ్చానా? దాసిగానా? నీతిశాసనంలో దాసి గావుండమనడం తప్పుగావచ్చు, కాని నాహృదయ శాసనంలో తప్పుగా కనపడటంలేదు. పిల్లిద్దర్నీ మళ్లివిడతియ్యనా? నాకూ కరుణ వుంది. కాయ్యనికాదు. నేను ప్రేమ అంటే కొద్దోగొప్పో యెరుగుదును. పాతివ్రత్యంలో ప్రేమయింకా చావలా.

రెండోరోజుకల్లా నాఅల్లుడు వొచ్చాడు. అమ్మన్నని వొక్క నిమిషం వొదలి వుండలేనట్లు వెంటనే పంపమన్నాడు. అమ్మన్న వెళ్లనంది. రాత్రి పడుకోడానికన్నా అతని గదిలోకి వెళ్లలేదు.

రమ్మన్నాడు. బలవంతం చెయ్యాపోయినాను రాముడిమీద అతనికి చాలా అనుమానముంది. తనహక్కులోవున్న యీనరమ్యగాన్ని, తన బానిసని, తనకెంతమాత్రమూ అక్కర్లేకపోయినాసరే, తనుపెట్టే బాధలన్నీ పడుతూ పడివుండవలసిందేగాని, యింకోడు తీసుకోకూడదు. యింకొకరిమీద మనసు ఆ భార్యకు పుట్టకూడదు. దేహమేకాదు, మనసు, ఆత్మ, అన్నీ తనవే. తనకికావలసినాసరే, అక్కర్లేకపోయినాసరే.

చిన్నప్పుడు మాగ్లాసులతో, మాకక్కర్లేనప్పుడుకూడా, యింకోళ్ళని మంచినీళ్ళు తాగనిచ్చేవాళ్ళంకాదు. మాకక్కర్లేకుంటా పారేసినపీలికైనాసరే, యింకోడుమహాభాగ్యమని యేరుకుంటే, యిచ్చెయ్యమని పోట్లాడి దాచుకునేవాళ్ళం. మేము పెంచుతున్న కుక్కపిల్ల, మేందాన్ని తిన్నినాసరే, యింకోళ్ళవెంట పరిగెత్తితే వూరుకోగలమా? స్త్రీలవిషయంలో యీ యెదిగిన మొగాళ్ళుకూడా చిన్నబిడ్డల స్థితిలో, అడివిమనుష్యులస్థితిలోవున్నారు. అట్లాంటిస్థితిలోనే నా అల్లుడూవున్నాడు. గదిలోపలికి అమ్మన్నని నెట్టాడు. రాముడు అడ్డపడ్డాడు. యింకననేసరి, తిట్లూ నువ్వెంతవంటే నువ్వెవడవనడం, కొట్టుకోడం, కూడాను. నేనడ్డపడి వొదిలించాను.

మర్నాడే అల్లుడు యెవరో పెద్దమనుషుల్ని తీసుకొచ్చాడు. అమ్మన్న వెళ్ళనంది. నేనూరుకున్నా. పోలీసు రిపోర్టుచేస్తానన్నాడు. యింకేంచెయ్యను? అమ్మన్నతో విశదంగాచెప్పి, వెళ్ళకతప్పదన్నా. వెడుతూ రాముడివైపు అమ్మన్న చూసినచూపు, మీరు నన్ను వురితీసినతరువాతకూడా జ్ఞాపకముంటుంది. ఆచూపుతో నామనస్సు పూర్తిగా మా అమ్మాయిదయిపోయింది. యింక రాముడుపడ్డబాధ సరేసరి. తనదాన్ని, చిన్నప్పటినించి తనని ప్రేమించినదాన్ని, గొడ్డులాగు లాక్కుపోతే, వాడికెట్లావుందో మా అమ్మాయి కెట్లావుండివుంటుందో?

నేను చేసిన పని.

మూడోరోజుకి అమ్మన్న పరిగెత్తుకొచ్చింది. వాడు నాబిడ్డని పెట్టిన కష్టాలు మీరు నేను చెప్పగలిగితే, చెవులుమూసుకొని పారిపోని వారుండరిక్కడ. ఆనరహంతకుడు నాబిడ్డనితీసుకొని పోతూవుంటే చూస్తూ వూరుకున్నానే అనే పశ్చాత్తాపంతో దహించుకుపోయినాను. రాముడు అన్నివిని నాముందరే అమ్మన్నని కావిలించుకొన్నాడు. యేమైనాగాని యింకనిన్ను వదలను లోకమంతా కలసినాసరే. మన్ని వేరుచెయ్యలేరు. వెధవనై పోయి ఓనాడివూరుకున్నా. యీసారి యీగుమ్మములో అడుగుపెట్టాడంటే వాణ్ణి రివాల్వరుతో కాల్చి చంపి, నిన్ను, రక్షిస్తా నన్నాడు' కాని ఆపని చేసిన తరువాతవాడు బతుకుతాడా! వాడికి వురిపడుతుంది, యింక నేనా మిగిలేది? ఆనిమిషంలోనే నేను చెయ్యవలసిందేమో నిశ్చయించుకున్నా. నాభార్యా దొంగపెళ్ళిచేస్తే వూరుకున్నా; నాబిడ్డనివాళ్ళు కష్టపెడితే వూరుకున్నా. రాముడిప్రేమ పెరగకుండా అబద్ధపుఉత్తరాలురాశా; నాఅమ్మాయిని ఒకటికివాళ్ళ దగ్గిరకిపంపా; ఈపరమనరకపుకార్యాలకి లోబరచడానికి తీసుకు పోయిచ్చా. రాముడూ, అమ్మన్నా పడ్డ బాధలన్నిటికి నేనే కారణం. యీపాపా లన్నిటికీ యిప్పుడు పరిహారం కావాలి.

మర్నాటికే పోలీసువాళ్ళని వెంటబెట్టుకుని నాఅల్లుడు సిద్ధమైనాడు. అమ్మన్నరకపోతే, ఆ స్త్రీరాజని అతనికి బెంగపట్టుకుంది. "యిట్లా రమ్మని" నాఅల్లుణ్ణిపిలచి, అందరూవినేట్టట్టు యిట్లాఅన్నా, నీవంటి తుచ్ఛుడు యీలోకంలో లేడు. దాన్ని ఆబాధలన్నీ పెట్టిన కిరాతకుడవు నువ్వు. ఆడదాని మొరవినేవాళ్ళు లేనిదేశం గనుక యీఆటలన్నీ సాగాయి. "లా" నిపెళ్లామని దాన్ని నిరికిస్తుంది. యింకోపెద్ద కోర్టుంది, దానికినిన్ను పంపిస్తున్నా ... ... గదిలో రాముడు రివాల్వరుకోసం వెతుకుతున్నాడు. తను సిద్ధంగ గుళ్ళుపెట్టి వుంచుకున్నది, నాచేతులో వుందయ్యేను. పోలీసు యినస్పెక్టరుపని నేను

చేసివుండటం యిప్పుడు పనికొచ్చింది. అల్లుడు గుండెల్లో కాల్చాను, చచ్చికిందపడ్డాడు. రివాల్వరవతల పారేశి అమ్మడువంక చూశాను. అది ఆ వచ్చిన వాడివంకన్నా చూడలేదు. అయ్యో! నాన్నా యేం చేశావంది.

"చావబోయ్యే ముందు ఒక పుణ్యం కార్య చేశాను" అన్నాను.

అంతే.

వురితియ్యండి నాకేం చింతలేదు.

మాతృగీతములు

నాయని సుబ్బారావు,
సాహితీ సమితి.

౬

నీవు వచ్చెదవని మంచినీళ్ళచెంబు
దీపమును పెట్టి కాచుకొంటిన యొకండ
నీపది దినమ్ములును రాత్రు లింతకనులు
కూరుకొనుచున్న నిను చూచుకొనెడు కోర్కె

ఈవు రావైతివేల తల్లీ! గుణములు
బిట్టు బిగిసినవింక నాపీనులకును
సవతిపిపాసమై నిరు త్రావిన శబ్ద
మకట! యిసుమంతయేనియు నందలేద!

నీకు దాహమ్ము కాలేదుగాక! యెంత
నేను జడుడను! నీపొంద నైనలోక
మమృతవారాశి కావలియుంచు గదవె!
ఈ చవిటిపట్టు నీరమ్ము లేలవలతు!